# శ్రీ దేవీ భాగవతము



చావలి ఆంజనేయమూర్తి

# శ్రీ దేవీ భాగవతము

(సుందర తేటతెలుగు పద్యాలతో
ఆంధ్రానువాదము)

**రచన**

**చావలి ఆంజనేయమూర్తి**

శ్రీగణేశ శారదా గురుభ్యోనమః



ఓం ఐం హ్రీం శ్రీం శ్రీమాత్రే నమః

# శ్రీదేవీ భాగవతము

(సుందర తేటతెలుగు పద్యాలతో ఆంధ్రానువాదము)


చావలి ఆంజనేయ మూర్తి

విశాఖపట్నం-43

## ముందుమాట

శ్లో॥ యత్రాస్తి భోగో న హితత్ర మోక్ష: యత్రాస్తి మోక్షో నహితత్ర భోగ:
శ్రీ సుందరీ పాద యుగార్చ కానాం భోగశ్చ మోక్షశ్చ కరస్థ ఏవ॥

శ్రీ భువనేశ్వరీ దేవి పాదముల నర్చించిన భోగమోక్షములు రెండు
ను లభించునని ఆర్యోక్తి. విష్ణు భాగవతాన్ని వ్యాస తనయుడు
శుకుడు పరీక్షన్మహా రాజుకు ఏడు దినాలలో వివరిస్తే దేవీ భాగవ
తాన్ని వ్యాసుడు, పరీక్షిత్తు కుమారుడగు జనమేజయునకు
తొమ్మిది దినాలలో విశదీకరించారు. ఇది పూర్తిగా అమ్మవారి
చరిత్ర  ఇందులో మంత్ర రహస్యాలు,పూజా విధానాలు
పారాయణయోగ్యమైన స్తోత్రపాఠాలు దైత్య సంహార కథలు ఎన్నో
నిక్షిప్తమైఉన్నాయి.ఈ సాగర భాగవతం నుండి భక్తులు మెచ్చే
కొన్ని రత్నాలు బహి ర్గతం చేయ డానికి చేసిన చిన్ని ప్రయత్నమే
నా యీరచన.
శ్రీదేవీ భాగవతానికి తెలుగులో వచన రూపంలో అనువాదాలెన్నో
వచ్చాయి. అయితే పద్య రూపంలో, అందునా సులభ గ్రాహ్యం
కోసం తేటగీతి  (వర్ణనల సందర్భంలో సీస పద్యాల లోనూ)
ఈ కావ్యాన్ని మీ ముందుకు తెస్తున్నాను. "ఆ పరితోషాద్విదుషాం
న సాధు మన్యే ప్రయోగ విజ్ఞానమ్" - గ్రంథ విస్తర భీతిచే కొన్ని
విషయాలు సంగ్రహించాను. కవిగా భక్తి, శృంగారాలను సందర్భా
ను సారంగా నిష్కర్షగా వివరించాను. విషయాల వింగడింపులో
కొంత స్వేచ్ఛ తీసుకున్నాను. కవయిత్రి మొల్లను ఆదర్శంగా గొని
సంగ్రహ రూపంలో శ్రీదేవీ భాగవతకావ్యాన్నిముందుంచుతున్నాను
రెండు నెలలలో గ్రంథ రచన పూర్తయింది. రచన చేస్తుండ
గానే ఎప్పటికప్పుడు డి.టి.పి చేసి సహకరించిన మిత్రులు కవి
విశ్రాంత  ఉపాధ్యాయులు బ్రహ్మశ్రీ పంతుల సీతాపతిరావు గారికి
కృతజ్ఞతాభి వందనాలు.

# శ్రీ దేవీ భాగవతము

దైవ స్తుతి

శ్రీ సుధాసింధు మధ్యలో శోభ గూర్చు
మణుల దీవి, చింతామణి మందిరమున
పరమ శివుని పర్యంక ప్రభాసమాన
సుందరంబగు "రూపు" ఆనంద మొసగు 1

సృష్టి పాలన సంహార స్థితులు నీకు
క్రీడ యౌగాదె , విధి హరి కీర్త నీయ !
పరయు, పశ్యంతి మధ్యమ వైఖరులను
వర్ణ రూపా ! ప్రసన్నమౌ వాక్కు నిమ్ము 2

గణములకు నెల్ల నాద్యుడౌ 'గణపతి' విగ
కవులకే కవి, విఘ్నాలు కలుగ నీక
కాచి రక్షించుమా! 'అమ్మకథ' ను వ్రాయ
పూను కొంటిని బంటును బొజ్జ గణప! 3

సుందరుల లోన సుందర శోభితుండు
కాంచన నగంబు రూపంబు గలుగు వాడు
తలచినన్ భీతి పోగొట్టి ధైర్య మిచ్చు
ఇష్ట దైవము 'మారుతి' నిల నుతింతు ! 4

రాజిత తపో విశాలు,నారాయణునకు,
నరులలో నుత్తముండగు నరున కిలను
దేవికి, సరస్వతికి,వ్యాస దేవునకును
ప్రణతు లొనరించి 'జయము' ను పలుకు వాడ 5

ఇట్లు ఇష్ట దేవతల స్తుతించి వాల్మీకి వ్యాసులనుతించి తెనుగున ప్రాచీన కవులు నన్నయ,తిక్కన , శ్రీనాథ, పోతనాధులకు ,కవయిత్రి మొల్లకు, అర్వాచీన కవులు,తిరుపతి వేంకట కవులు, విశ్వనాధ పత్య నారాయణాదులకు  శిరసు వంచి నమస్కరిస్తూ, నందన నామ సంవత్సర శ్రావణ పూర్ణిమ హయ గ్రీవ జయంతి నాడు, వ్యాసకృత శ్రీమద్దేవీ భాగవత మహాపురాణాంధ్రీ కరణంబు నకు నుద్య మించితిని.

## ప్రథమ స్కంధము

**శ్లో॥ సేవనీయ తమా 'శక్తి:'**
**సర్వేషాం శుభమిచ్ఛతామ్**
**పరా ప్రకృతి రాద్యాచ**
**సర్వగా సర్వదా శివా ॥**

**శ్రీలు విలసిల్లు నైమిశ క్షేత్రమందు**
**శౌనకాది మహామునుల్ శాంతి గోరి**
**నీతితత్త్వ పురాణజ్ఞు సూతు గాంచి**
**విశద మొనరింప వేడె 'దేవీచరిత్ర'** 1

'ధన్యుడవు సూత! వ్యాసుని దయ పురాణ
ములను విని జ్ఞాన మొందిన పుణ్య నిధివి
కలియుగాన మనస్సు వైకల్ప మొందు
స్త్రీల రక్షణ లోపించు సిరులె ముదము 2

శివుని గొల్వరు, హరికథల్ చెప్ప వినరు
వర్షములు లేక కరువులు వరల గలవు
అన్న విక్రయమగు, స్త్రీలు హద్దు మీరు
తల్లి తండ్రుల పై సుతుల్ దయను వీడు 3

వరలు కలి దోష పాప నివారకంబు
సత్య ధర్మాల నిలయమై శాంతి నిచ్చు
గోప్ప మౌ గాథ వినిపింప కోర్కె మాకు
అనిన విని సూతు డిటుపల్కె మునుల తోడ 4

భోగ మోక్షద మగు దేవి భాగ వతము
వ్యాసముని జనమేజయ పార్థివునకు
తొమ్మిది దినాల లో జెప్పె "అమ్మ కరుణ"
దాని వినిపింతు, మీరు సంత సము గనుడు 5

## శుక జననము

పూర్వము సరస్వతీ తీర పుణ్య భూమి
వ్యాసు డొకనాడు "కలవింక" పక్షి జంట
పిల్లలన్ జూపు ప్రేమకు నుల్ల మలర
తనకు పుత్రులు లేరని తలచె నిటుల 6

పుత్ర డున్న వార్ధక్యాన పుష్టి గూర్చు
తనువు చాలింప నొసగును తర్పణముల
పుత్ర పౌత్రుల యశము పెంపొంద జేయు
పుత్రు లిల లేక 'గతి లేదు' పుడమి యందు 7

అంద మైనట్టి మందిర మమరి యున్న
ధన కనక వస్తు వాహనాల్ ధరణి గల్ల
అనుభవింపగ వారసు లమర కున్న
నరక యాతన పొందు మనంబు తుదకు 8

సుతుని పొందంగ మేరు పర్వతముజేరి
ఘోర తప దీక్ష గొన బోవ నారదుండు
వ్యాసుగని 'శక్తి తత్త్వంబు' వ్యక్తబరచి
తపముకై ఏక వర్ణ మంత్రంబు నిచ్చె 9

వంద సంవత్సరములు తపస్సు జేసి
వ్యాస తేజంబు విశ్వాన వ్యాప్త మయ్యె
భీతి మాన్పి దేవేంద్రుని భూత పతియు
"మునికి ప్రత్యక్ష మయ్యె సమ్మోద మొదవ 10

రుద్రుడిట్లనె " ఓ మునీ ! భద్ర మగుత!
సర్వ తేజో మయుడు జ్ఞాని , సాత్త్వి కుండు
పుత్రునిగ పొంద గలవ"న పూజ్య వ్యాసు
డరిగె తన యాశ్రమమునకు మురియుచు మది 11

వ్యాసు డొకపరి, అగ్నిని వ్యాప్తి జేయ
అరణి మథియింప ,'సుతువాంఛ' అధిక మయ్యె
మంచి కాంతను ఏరీతి నెంచ గలను ?
"కాంత కాళ్లకు సంకెలల్ గాదె తలప" 12

అనుచు తర్కింప, మనము మోహంబు నొంద
చూచు చుండగ నంత 'ఘృతాచి' వచ్చె
వ్యాసునకు నామె పై కోర్కె వరలె నపుడు
కాంత లేకుండ, వ్యాసుండు గనియె సుతుని 13

కామ భావాన 'రేతస్సు' కడకు వాని
అరణి బడె, మంధనము జేయ నబ్బురముగ
సుతునిగా మారె పేరిడె 'శుకుడ'టంచు
కాంత లేకుండ వ్యాసుడు గనియె సుతుని 14

జాత కర్మాదికము, బ్రహ్మ చర్య వ్రతము
పూని శుకుడు, శాస్త్రాలను పూర్తి జేసె
పెరిగి, పెద్దైన పుత్రుని ప్రేమ జూచి
హర్ష హృదయాన, కోరె, గృహస్థు గాగ 15

## శుక వ్యాసుల సంభాషణ

"కాళ్లకును సంకెలల్ గాదె కాంత" యనుచు
తాను తలపోసి,సుతునికై తపము జేసి
పుత్రునకు 'పెండ్లి చేయుట' పుణ్య మనుచు
పలికె శుకు గాంచి, వ్యాసుండు బహు విధాల 16

'పుత్రులన్ గని వంశాన్ని పెంచు మన్న
తగిన సంతతి గల్గ నోదార్పు గల్గు
మరణ కాలాన దు:ఖాన, మనసు భ్రమియ
ఆప్త వాక్యాల తో వారు నాదు కొనును 17

కాదు గృహమన, బంధ నాగార మిలను
కారణము,బంధ మోక్షాల కతని 'మనసె'
న్యాయముగ నర్థ కామాల ననుభవించు
నుత్తమ 'గృహస్థు' మోక్షంబు నొంద గలడు 18

'కాన పెండ్లాడి సుతుగని, కామ్య సుఖము
తీర్చు కొను వేళ యిది శుకా ! దివ్య మైన
మెట్ట వేదాంత మెపుడైన బట్టు మదికి
రా ! గృహస్థు గ మారుమా! రమణి గొనుము 19

End of Preview.

Rest of the book can be read @

http://kinige.com/kbook.php?id=1244

* * *

Read other books of Chavali Anjaneya Murthy@

http://kinige.com/kbrowse.php?via=author&name=Chavali+Anjaneya+Murthy&id=436